తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | మంగళవారం-10- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 14 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in

## కాళేశ్వరం ప్రయోజనాలు
# ప్రజలకు తెలుసు

**బీజేపీ, కాంగ్రెస్ ఎజెండా ఒక్కటే – కేసీఆర్ ను బదనాం చేయడమే లక్ష్యం**

- మరో దేశంలో కాళేశ్వరం నిర్మించి ఉంటే అది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేది
- కానీ మన దేశంలో మాత్రం కాంగ్రెస్, బిజెపి కుసంస్కారం
- కుచ్చితమైన రాజకీయాలకు పావుగా మారింది, కేటీఆర్ ఆగ్రహం
- ప్రాజెక్ట్ అనేది వ్యక్తిగత నిర్ణయం కాదు – మంత్రివర్గ ఆమోదంతోనే నిర్మాణం
- కుట్రపూరిత రాజకీయాలకు భయపడేది లేదు
- బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరిక

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల విమర్శలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రెండు పార్టీలు ఒక్కటే ఏజెండాతో కలిసి మా పార్టీ అధినేత కెసిఆర్ గారిని బదనాం చేయాలన్న కుట్రతో పనిచేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఒక్క వ్యక్తి నిర్ణయం మాత్రమే కాదని,అప్పటి తెలంగాణ మంత్రివర్గం సమిష్టిగా నిర్ణయం తీసుకుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

మిగతా 2లో..





### కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై
# సీఎం రేవంత్ కసరత్తు

- ఢిల్లీలో కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ చర్చ
- పాత మంత్రుల వద్ద ఉన్న శాఖల వివరాలు సమీక్ష
- కొత్త మంత్రులకు కొత్త శాఖలే కేటాయించే అవకాశం
- ఎస్సీ, బీసీ సామాజిక న్యాయం అంశంపై చర్చ
- మిగిలిన ఖాళీల భర్తీపై కూడా చర్చ
- అసంతృప్త నేతల అంశం కాంగ్రెస్ నేతల దృష్టికి
- మల్లికార్జున ఖర్గేతో భేటీ తర్వాత నిర్ణయం
- ఖాళీగా ఉన్న శాఖల జాబితాలో కీలకమైన శాఖలు

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు ప్రారంభించారు. ఇదే అంశంపై సోమవారం మధ్యాహ్నం దిల్లీకొచ్చిన ఆయన సాయంత్రం ఇక్కడి ఇందిరాభవన్‌లో పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్‌తో సుమారు గంటపాటు చర్చించారు.

మిగతా 2లో..

## థాణేలో
## రైలు ప్రమాదం

**బ్యాగులు రాసుకుపోయి నలుగురు దుర్మరణం**

- తొమ్మిది మంది గాయాలు
- రైలు గార్డు అప్రమత్తతతో ఘటన వెలుగులోకి
- మృతుల వివరాలు విడుదల
- ఆటోమెటిక్ ద్వారాల ఏర్పాటు నిర్ణయం

న్యూఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు)

మహారాష్ట్రలోని థాణె జిల్లాలో సోమవారం ఉదయం రెండు లోకల్ రైళ్ల ప్రయాణికులు ప్రమాదవశాత్తూ ఒకరికొకరు రాసుకుపోయి జారిపడటంతో నలుగురు మరణించారు. తొమ్మిది మంది గాయపడ్డారు. ఎదురెదురుగా ప్రయాణిస్తున్న ఈ రెండు రైళ్లలో ఒకటి కాసర వైపు మరొకటి ఛత్రపతి శివాజీ మహరాజ్ టెర్మినస్‌పై వైపు వెళ్తున్నాయి.

మిగతా 6లో..



## రికార్డ్ స్థాయిలో
## యాసంగి ధాన్యం కొనుగోళ్లు

- 8,378 కొనుగోలు కేంద్రాల నుండి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 2023 తో పోలిస్తే 13 లక్షల మెట్రిక్ టన్నులు అధికం
- 12.33 లక్షల మంది రైతులకు 15,121 కోట్ల చెల్లింపులు
- బి.ఆర్.ఎస్ పాలనతో పోలిస్తే అదనంగా 9,139 కోట్ల చెల్లింపులు
- మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణా రాష్ట్రంలో ధాన్యం దిగుబడి సంచలన రికార్డు నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.బి.ఆర్.ఎస్ పాలనతో పోల్చుకుంటే సరిగ్గా జూన్ 8 నాటికి అధికంగా 13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్నిరాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిందని ఆయన వెల్లడించారు.

మిగతా 2లో..



### టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించిన
# పార్టీ హైకమాండ్

- తెలంగాణ పీసీసీ కార్యవర్గం ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం
- పీసీసీకి 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది ప్రధాన కార్యదర్శులు
- ఉపాధ్యక్షులుగా ఎంపికైన ప్రముఖ నేతల జాబితా
- ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి–కేసీ వేణుగోపాల్ భేటీ
- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చ
- పాత మంత్రుల శాఖల మార్పుపై కీలక చర్చ
- మంత్రివర్గ విస్తరణ, కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలపై చర్చ

2లో..

## అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ
## రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంపు

**సంక్షేమ నిధి ఏర్పాటు... వారి సేవలను గుర్తిస్తూ ప్రభుత్వ కీలక నిర్ణయం**
**పోస్టరును రిలీజ్ చేసిన మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ఉన్నతాధికారులు**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాయాలయాల్లో పని చేస్తున్న అర్చకుల చిరకాల కోరికను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీర్చారు. అన్ని ఆలయాల్లో సుదీర్ఘ కాలంగా సేవలు అందిస్తున్న అర్చక, ఉద్యోగ సంక్షేమ నిమిత్తం ప్రత్యేకంగా నిధిని ఏర్పాటు చేశారు. సోమవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డైరెక్టర్ వెంకటరావు తదితర అధికారులతో అర్చక, ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టరును రిలీజ్ చేశారు.



మిగతా 2లో..

### ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి
# పాలన చేస్తున్నాం...

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం., రాష్ట్ర మంత్రులు పొన్నం, పొంగులేటి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.
సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రఘునాథపాలెంలో నిర్మించనున్న గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏర్పాటు చేసిన సభలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గతంలోని పెద్దలు ముందు చూపుతో రాష్ట్ర నలు వైపులా నుంచి వచ్చే పేద విద్యార్థుల కోసం హైదరాబాద్ హిమాయత్ నగర్ లో కట్టిన గౌడ హాస్టల్ అనేక మంది మేధావులను తయారు చేసిందని అన్నారు.



మిగతా 2లో..



## పెంచిన బస్‌పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

- సీపీఐ (ఎం) డిమాండ్
- పేదలపై పెరుగుతున్న భారం
- ఉచిత బస్సు ప్రయాణం vs ఛార్జీల పెంపు
- సీపీఐ(ఎం) కలిన విమర్శలు
- పెంచిన ఛార్జీల ఉపసంహరణ డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ ప్రజల, విద్యార్థుల బస్‌పాసులను 20శాతానికిపైగా పెంచి ప్రయాణీకులపై విపరీతమైన భారం మోపింది. గ్రేటర్ హైదరాబాదు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ఒక్కో ప్రయాణీకునిపై రు.250 నుండి 300ల వరకు ప్రతి నెలా భారం పడుతున్నది.

మిగతా 6లో..

## వారికి తెలియకుండా
## నేను ఏ పనీ చేయలేదు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విచారణ ముగిసింది. సుమారు 8 గంటలపాటు ఆయన్ని ప్రశ్నించిన డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 11వ తేదీన మరోసారి విచారణకు రావాలంటూ ఆయన్ని కోరినట్లు సమాచారం.
మరోవైపు.. ఇవాళ్టి విచారణలో ఆయన అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకపోగా.. సిట్‌కే ఎదురు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్‌కు తాను ఆదేశాలు ఇవ్వలేదని.. అలా చెప్పినట్లు ఆధారాలు చూపించాలని సిట్ అధికారులను ఆయన కోరినట్లు తెలుస్తోంది. తాను ఎఫ్ఐబీలో పనిచేస్తున్నప్పటికీ తనపై అధికారులు ఉన్నారని.. తన పైఅధికారులకు తాను చేసిన ప్రతీ పనీ తెలుసని ఆయన స్టేట్‌మెంట్ ఇచ్చారు. అయితే అడిగిన ప్రశ్నలకు వివరణ ఇవ్వకపోవడంతో మరోసారి విచారణకు రావాలని సిట్ కోరింది.
తాను చేసిన ప్రతీ పనికి నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, వారికి తెలియకుండా తాను ఏ పనీ చేయలేదన్నారు. అయితే ఎస్ఐబీ కార్యాలయంలో ధ్వంసమైన హార్డ్ డిస్క్‌కు సంబంధించి ఎలాంటి సమాచారాన్ని సిట్ అధికారులకు ప్రభాకర్‌రావు చెప్పలేనట్లుగా తెలుస్తోంది.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# కాళేశ్వరం ప్రయోజనాలు ప్రజలకు తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ఇదే విషయాన్ని కూడా గతంలో మంత్రులుగా పనిచేసిన ఈటెల రాజేందర్ తో పాటు హరీష్ రావు స్పష్టం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం ప్రభుత్వ విధానపర నిర్ణయం. ఆచరణలో పెట్టే బాధ్యత అధికారులు, యంత్రాంగం పై ఉంటుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని, కాళేశ్వరం అంశంలో దాచాల్సిందేమీ లేదు. ఇది సంపూర్ణంగా పారదర్శకంగా జరిగిన పనిఅని చెప్పారు.

హరీశ్ రావు ప్రజెంటేషన్ చూస్తే అసలు విషయం తెలుస్తుందన్నారు. మొన్న మా మా పార్టీ నేత హరీశ్ రావు చేసిన ప్రజెంటేషన్‌ను చూసి ఉంటే ప్రతి ఒక్కరికీ కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రాధాన్యత, ప్రయోజనం సులభంగా అర్థమయ్యేదని కేటీఆర్ అన్నారు. అరటిపండు వొలిచినట్టుగా హరీశ్ రావు వివరించారు'' అని కేటీఆర్ ప్రస్తావించారు. 45 లక్షల ఎకరాలకు నీరు అందించేలా కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్‌ను ఇతర దేశాల్లో ఏ నాయకుడు నాలుగు సంవత్సరాలు పూర్తి చేసి ఉంటే, ఆ దేశ చరిత్రలో వారి వారి పేరు అజరామరంగా, శాశ్వతంగా నిలిచిపోయేదని, ఆ నాయకుడి పాలనను ప్రశంసలతో ముంచేత్తేవారన్నారు. కానీ మనదేశంలో మాత్రం రాజకీయ కుయుక్తులు, కుట్రలకు ఇంతటి ఘనమైన కాలేశ్వరం ప్రాజెక్టు పావుగా మారిందని'' కేటీఆర్ వ్యాఖ్యానించారు.

''బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి ఒకే ఎజెండాతో పనిచేస్తున్నాయి. ఏదో ఒకటి చేసి కేసీఆర్ ను బదనాం చేయాలని చూస్తున్నాయి. దున్నపోతు ఈనిందంటే దుడ్డేను కట్టేయమన్నట్టుగా అసత్య ఆరోపణలు చేస్తూ నోటీసులతో వేధిస్తున్నారు'' అని కేటీఆర్ మండిపడ్డారు. ఎలాగైనా మమ్మల్ని ఇరిటేట్ చేయాలని నోటీసులు ఇస్తున్నారు. మేము ఇప్పటికే ఈ అంశంలో చెప్పాల్సినదంతా స్పష్టంగా చెప్పాము. ఈరోజు కమిషన్ ముందు హరీశ్ రావు పూర్తి అంశాలు వివరించారు. కేసీఆర్ చెప్పేదేమీ కొత్తగా ఉండదు'' అని కేటీఆర్ అన్నారు.

భాక్రా నాగల్, నాగార్జున సాగర్, నర్మద, ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టులు నిర్మించడానికి దశాబ్దాల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాలు తీసుకున్నాయని, కానీ కేసీఆర్ మాత్రం కేవలం నాలుగేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను పూర్తిచేశారని కేటీఆర్ గుర్తు చేశారు. ''ఇది సాధారణ విషయం కాదు. మరో దేశంలో ఇలా జరిగి ఉంటే కేసీఆర్ కు సమున్నత పురస్కారాలు వచ్చేవి'' అని అన్నారు. కానీ మన దేశంలో మాత్రం బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇంతటి భారీ ప్రాజెక్టును రికార్డు సమయంలో కట్టినందుకు ఇబ్బందులకు గురి చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసే విధ్వంసకర కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ప్రస్తుతం నడుస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా వైఫల్యంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఎన్నికలకు ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. పదవుల్లోకి రాగానే ప్రజలను మోసం చేశారు. రాష్ట్రాన్ని విధ్వంసకర ఆలోచనలతో నాశనం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు భయపడే వారెవరు మా పార్టీలో లేరని కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మీడియా మేనేజ్‌మెంట్ తో ప్రధాని మోదీ దృష్టిలో పడేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై
# సీఎం రేవంత్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పాత మంత్రులు చూస్తున్న బాధ్యతలు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న శాఖల జాబితాను ఆయనకు అందించినట్లు తెలిసింది. కొత్తవారికి పూర్తిగా కొత్త శాఖలు కేటాయించాలా... పాత మంత్రులు చూస్తున్న అదనపు శాఖలను వారి నుంచి తొలగించి వీరికివ్వాలా... అన్న విషయమై సమాలోచనలు చేశారు. ప్రస్తుతం సీఎంతో పాటు 11 మంది మంత్రుల చేతుల్లో దాదాపు 29 శాఖలున్నాయి. కీలకమైన మున్సిపల్, హోం, విద్యా శాఖలను సీఎం తనవద్దే ఉంచుకున్నారు. శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సీతక్కల వద్ద మూడేసి శాఖలున్నాయి. తాజా విస్తరణతో క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కి చేరింది. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు ప్రాధాన్యం కల్పించి, సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లామని, మంత్రులకు శాఖల కేటాయింపులోనూ అదే ప్రాధాన్యం కొనసాగించాలనే విషయంపైనా వారు మాట్లాడుకున్నట్లు సమాచారం. మిగిలిన ఖాళీల భర్తీ అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి తోపాటు మరో ఇద్దర్ని క్యాబినెట్‌లోకి తీసుకోవాలని భావించినప్పటికీ సాధ్యంకాకపోవడానికి దారితీసిన అంశాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నట్లు తెలిసింది. అసంతృప్త నాయకులతో పార్టీ రాష్ట్ర నాయకత్వం మాట్లాడిన విషయంపైనా రేవంత్‌రెడ్డి... వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

ఇప్పటివరకున్న సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి, పాత మంత్రుల శాఖల్లో మార్పులు చేయబోరని, కొత్తవారికి కొత్త శాఖలు కేటాయిస్తారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. హోం, ప్రాథమిక, ఉన్నత, వైద్య విద్య శాఖలు, పశు సంవర్ధకం, పాడి పరిశ్రమాభివృద్ధి, గనులు, మైనార్టీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, కార్మిక, ఎంఎస్ఎంఈ, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖలు ఖాళీగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను ఎవరికీ కేటాయించలేదు. మున్సిపల్ శాఖను కోర్, రూరల్ విభాగాలుగా విభజించారు. ఇందులో కొన్ని కొత్త మంత్రులకు అప్పగించవచ్చని చెబుతున్నారు. అయితే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో చర్చించిన అనంతరం దీనిపై ఒక నిర్ణయానికి రావాలని వారిద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి మంగళవారం మల్లికార్జునఖర్గేతో సమావేశమయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఆ తర్వాతే శాఖల కేటాయింపుపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

# రికార్డ్ స్థాయిలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం ఆయన ధాన్యం కొనుగోళ్ల విషయంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బి.ఆర్.ఎస్ పాలన చివరి రోజుల్లో అంటే సరిగ్గా జూన్ 8 నాటికి నాటి ప్రభుత్వం 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా రాష్ట్రంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే జూన్ 8 నాటికి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని ఆయన తెలిపారు. వానా కాలం సీజన్ లో రికార్డు స్థాయిలో దిగుబడి అయిన ధాన్యాన్ని పరిగణనలోకి తీసుకోవడంతో పాటు ప్రస్తుత వానాకాలం సీజన్ లో సాగు ఆయిన విస్తీర్ణాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి కొనుగోలు ప్రక్రియను చేపట్టిందని ఆయన తెలిపారు.

2023 యాసంగి సీజన్ లో నాటి ప్రభుత్వం 7,034 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి జూన్ 8 నాటికి 59 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం అదే యాసంగి సీజన్ లో 8,378 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి 72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఆయన వివరించారు. అదే విదంగా ధాన్యం కొనుగోలు చేసిన 12.33 లక్షల మంది రైతాంగానికి ప్రస్తుత ప్రభుత్వం 15,121 కోట్ల రూపాయలను చెల్లించామన్నారు. అదే గత యాసంగి సీజన్ లో అప్పటి ప్రభుత్వం 9.81 లక్షల మంది రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేసి 5,982 కోట్లు చెల్లించిందన్నారు. చెల్లింపులలో కూడా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలో యాసంగి సీజన్ లో జూన్ 8 నాటికి కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రస్తుత ప్రభుత్వం 9,139 కోట్లు అధికంగా చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా 2023 యాసంగి సీజన్ తో పోల్చుకుంటే అదనంగా 1,344 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలబడిందన్నారు. బి.ఆర్.ఎస్ పాలకులు గొప్పగా చెప్పుకునే కాళేశ్వరం నిరుపయోగంగా మారినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి చేసుకోవడం వ్యవసాయ చరిత్రలోనే చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు.

## టీపీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించిన
# పార్టీ హైకమాండ్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)



తెలంగాణ పీసీసీ కార్యవర్గాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సోమవారం ప్రకటించింది. పీసీసీలో 27 మంది ఉపాధ్యక్షులు, 69 మంది జనరల్ సెక్రటరీలను ప్రకటించింది. అందుకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. పీసీసీ ఉపాధ్యక్షులుగా.. బల్మూరి వెంకట్, బసవరాజ్ సారయ్య, బొంతు రామ్మోహన్, కుమార్‌రావు, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, ఝాన్సీరెడ్డి, బండి రమేష్, కొండ్రు పుష్పలీల, కె.నీలిమా, బి.కైలాష్‌కుమార్, ఎన్.శ్రీనివాస్, ఆత్రం సుగుణ, గాలి అనిల్‌కుమార్, సీహెచ్ సత్యనారాయణ, ఎల్.ధన్వంతి, ఎం.వేణు గౌడ్, కె.వినయ్ రెడ్డి, కె.మల్లయ్య, ఎం.ఎ.ఫహీం, ఎస్. సురేశ్‌కుమార్, అక్సర్ యూసుఫ్ జాహీ, ఎస్.జగదీశ్వర్‌రావు, నవాబ్ నిజాహిద్ ఆలం ఖాన్, జి.మోహన్ రెడ్డి, సీహెచ్ సంగమేశ్వర్ ఉన్నారు.

మరోవైపు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి గంట పాటు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య కొత్త మంత్రులకు శాఖల కేటాయింపులపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అలాగే పలువురు మంత్రులకు సంబంధించిన శాఖల మార్పుపై ఈ భేటీలో కీలక చర్చ జరిగినట్లు సమాచారం.

మంగళవారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యే అవకాశాలున్నాయి. ఖర్గేతో సైతం కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అలాగే మరో ముగ్గురిని మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై సైతం చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం. అదే విధంగా కార్పొరేషన్ల చైర్మన్ల నియామకం, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చించే అవకాశం ఉంది.

## అర్చక, ఉద్యోగులకు గ్రాట్యుటీ
# రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంపు

(మొదటి పేజీ తరువాయి)



అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... అర్చక, ఉద్యోగుల కోసం తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. ఈ సంక్షేమ ట్రస్టు ద్వారా దేవాదాయ శాఖ పరిధిలో గల సహాయ కమీషనర్ స్థాయి వరకు గల దేవాలయాలలో పని చేసే సుమారు 13,700 మంది అర్చకులు, ఇతర ఉద్యోగులకు లబ్ధి చేకూరుతుందని ఆమె వ్యాఖ్యానించారు. అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి ఇవ్వడం జరుగుతుందన్నారు. ధూపదీప నైవేద్య అర్చకులకు మరణానంతరము చెల్లించు గ్రాట్యూటి నిర్ధారించినట్టు చెప్పారు. మరణానంతరము చెల్లించు ఎక్స్ గ్రేషియా, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తము చెల్లింపు ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. ఈ నిధి కింద ఉద్యోగులకు.... మెడికల్ రీయింబర్స్ మెంట్, వివాహ నిమిత్త పథకం, ఉపనయన పథకం, గృహ నిర్మాణ, కొనుగోలు మరియు మరమ్మత్తుల నిమిత్త పథకం, విద్యా పథకం, విధులు నిర్వహించలేని వికలాంగులైన ఉద్యోగులకు ఆర్థిక సహాయ పథకం అందజేయడం జరుగుతుందన్నారు. పైన పేర్కొన్న పథకాలలో రెగ్యులర్ అర్చకులు, ఇతర ఉద్యోగులకు మరణానంతరము లేదా రిటైర్మెంట్ గ్రాట్యూటి పథకానికి 28.05.2025 రోజున అర్చక సంక్షేమ బోర్డు వారు గతంలో చెల్లించిన గ్రాట్యుటీ రూ 4 లక్షల నుండి రూ 8 లక్షలకు పెంచినట్టు చెప్పారు. ఇట్టి గ్రాట్యుటీ మొత్తమును సదరు ఉద్యోగి యొక్క బ్యాంకు ఖాతాలో ఏక మొత్తములో వారి సర్వీసు కాలమునకు లోబడి చెల్లిస్తామన్నారు. ఎవరైనా అకాలం చనిపోతే, అంతిమ సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ20,000/ ల నుండి రూ 30,000/ లకు పెంచినట్టు చెప్పారు. కాగా, ఈ అంశానికి సంబంధించి ప్రాంతీయ, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులు అర్చక, ఉద్యోగ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేస్తారని మంత్రి వివరించారు. ఈ నిర్ణయంతో అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులకు పెద్ద ఎత్తున లబ్ది జరుగుతుందని మంత్రి కొండా సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నాం...

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం జిల్లా కేంద్రంలో అటువంటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఇది భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ కు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్న ఊరిలో సామాన్య కుటుంబంలో పుట్టి సమాజాన్ని ప్రభావితం చేసి రాజుగా పాపన్న గౌడ్ ఎదిగారని, గోల్కొండ కోటను కొల్లగొట్టి రాజుగా పాలించగలనని స్ఫూర్తిని అందించారని తెలిపారు. బ్రిటిష్ చరిత్ర కారుడు సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను మనందరికి అందించారని తెలిపారు.

నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతుందని, ప్రజల అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న వనరులు, సంపద అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజలకు దామాషా పద్ధతిలో అందించాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు మన తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రారంభించి, చిన్న పొరపాటు కూడా జరగకుండా కుల సర్వే అతి తక్కువ సమయంలో విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు.

రాష్ట్రంలో శాస్త్రీయ బద్ధంగా సర్వే చేసి శాసన సభ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపించామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా చేస్తామని ప్రకటించాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు.

వనరులు దామాషా పద్ధతిలో పంచే పద్ధతి భవిష్యత్తులో బడ్జెట్లో కేటాయిస్తామని, కేటాయించిన నిధులను నిష్పక్షపాతంగా ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సర కాలంలో గౌడ కులస్తుల కమ్యూనిటీ భవన నిర్మాణంతో పాటు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నేడు గౌడ సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు, మంత్రులు పొంగులేటి, తుమ్మల చెరో 50 లక్షల రూపాయలు, ఉప ముఖ్యమంత్రి కోటి రూపాయలు గౌడ కమ్యూనిటీ భవనానికి మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు గౌడ హాస్టల్ 6 కోట్ల రూపాయలతో నిర్మించామని, యాదగిరిగుట్ట దగ్గర 60 గదులతో గౌడ భవన్ ట్రస్ట్ నిర్మించిందని తెలిపారు. వేములవాడ ఆలయ సమీపంలో 45 రూములతో సత్రం నిర్మిస్తున్నామని, జోగులాంబ, కొమురవెల్లి ఆలయాల వద్ద స్థల సేకరణ జరుగుతుందని మంత్రి తెలిపారు. భద్రాచలం ఆలయం వద్ద కూడా గౌడ సత్రం నిర్మించేందుకు సహకరించాలని కోరారు.

కులవృత్తిని కాపాడుకోవడంతో పాటు పిల్లలను చదువు వైపు కూడా ప్రోత్సహించాలని, విద్య తోటే అన్ని సమస్యలకు పరిష్కారం





లభిస్తుందని అన్నారు. తాటి చెట్లు ఎక్కేవారి ప్రాణాల రక్షణ కల్పించేందుకు కాటమయ్య రక్షక కిట్ లనుపంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు.

వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఆదాయం సమకూర్చే తాటి, ఈత, ఖర్జూర మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుత సీజన్ లో 40 లక్షల ఈత మొక్కలు,5 లక్షల తాటి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని వీటిని ప్రతి ఊరిలో ప్రభుత్వ స్థలంలో కాలువల వెంబడి పెద్ద ఎత్తున నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. కుల గణన జరిగిన తర్వాత మంత్రివర్గ విస్తరణ లో వెనుకబడిన వర్గాల వారికి అవకాశం దక్కిందని మంత్రి తెలిపారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణం కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గౌడ కమ్యూనిటీ భవనానికి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు ఐదు రెట్లు ఇవ్వమని కోరారని, తప్పకుండా అవసరమైతే అధికంగా కూడా తన తరపున కేటాయించి పూర్తి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మనం పుట్టిన కులాన్ని గౌరవించుకొంటు, ఇతర కులాలను ఎప్పుడు కించపరిచే విధంగా ప్రవర్తించడానికి వీలు లేదని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేడు నాంది పలకడం సంతోషంగా ఉందని అన్నారు.

హైదరాబాద్ లో ఉన్న కొన్ని ఫంక్షన్ హాల్ లో వేడుకలు చూస్తే ఆశ్చర్యంగా ఉంటుందని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి వివాహ వేడుకలు జరుపుతున్నారని, పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహం వంటి శుభ కార్యాలు నిర్వహించుకునేందుకు వేదికగా ఉండేలా కమ్యూనిటీ హాల్స్ రాబోయే తరాలకు ఉపయోగ పడుతుందని అన్నారు.

హిమాయత్ నగర్ లో ఉన్న గౌడ సంఘ భవనం నిర్మిస్తే నేడు మనకు ఉపయోగ పడుతుందని, అదేవిధంగా మనం నిర్మించే భవనం భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలని అన్నారు. కులవృత్తులు అంతరించి పోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గౌడ వృత్తి చాలా కఠినమైన వృత్తి అని, ప్రతి రోజు సాహసోపేతంగా కుల వృత్తి నిర్వహిస్తారని తెలిపారు. మైక్రో సాఫ్ట్ సంచాలకులతో చర్చసందర్భంగా ఆయన ఇప్పటికీ వడ్రంగి పని చేస్తున్నారని తెలుసుకున్నానని, మనం ఉన్నత చదువులు చదివినప్పటికీ కులవృత్తిని నిర్లక్ష్యం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంతమంది జనాభా ఉంటే అంత ఫలాలు అందాలనే రాహుల్ గాంధీ నినాదం మేరకు రాష్ట్రంలో కుల సర్వే పరిపూర్ణంగా నిర్వహించామని అన్నారు. శాస్త్రీయ బద్ధంగా ఎక్కడా లొసుగులు లేకుండా కుల సర్వే చేశామని అన్నారు . మన కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని చివరికి ప్రధానమంత్రి కూడా ముందుకు వచ్చి కులగనను చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత పాలకులు పేదల సంక్షేమం విస్మరించారని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వెనుకబడిన కులాలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో పాలన సాగిస్తున్నామని అన్నారు.

రాబోయే సంవత్సరం నాటికి గౌడ కులస్తులు కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తిచేసే బాధ్యత డిప్యూటీ ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా మంత్రులపై ఉంటుందని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ బీసీ వర్గాలకు పాలనలో సముచిత స్థానం కల్పించామని అన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో నూతన చట్టం ప్రవేశ పెట్టామని అన్నారు. గౌడ సోదరులకు కల్లు తీసే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ చేశామని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ గౌడ సంఘం సొసైటీలను తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. రాజకీయంగా బీసీలు ఎదిగేందుకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
మంగళవారం-10- జూన్ 2025


# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సాధ్యం

- జూన్ పదిహేను వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్
- జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు:**




ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టికృషి, సమన్వవయంతో బాల కార్మికు వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలమేరకు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 9 నుండి 15వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంపై సోమవారం రోజున కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి అధ్యక్షతన నిర్వహించగా హాజరైన కలెక్టర్ ప్రావిణ్య గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ,

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ టీమ్ నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ , మరియు చైల్డ్ హెల్ప్ లైన్, షేర్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ,స్వచ్ఛంద సంస్థల సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు.

పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు, కాగా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ గార్డెన్ లో ర్యాలీ, అనంతరం లేబర్ అడ్డా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ ఏఎస్ వినిత, ఎన్సిఎల్పి డైరెక్టర్ బుర్ర అశోక్ కుమార్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్,చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, ఏహెచ్టియూ ఎస్ఐ పీ ఫిలిప్ రాజ్, పిసి రాము, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రోగ్రాం మేనేజర్ బత్తుల కరుణ, సోషల్ వర్కర్స్ ఎం శ్రీనివాసులు, జి సునిత, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్, షేర్ స్వచ్ఛంద సంస్థ కో ఆర్డినేటర్ టి శిరీష, ప్రతినిధులు బి జమున, బి జ్ఞానేశ్వరి, చామంతి తదితరులు పాల్గొన్నారు





# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నిర్వహించిన ప్రజావాణి
- కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు.

సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, సాగునీటిపారుదల, మెప్మా, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, తదితర శాఖలకు సంబంధించి 137 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్,తెలంగాణ ముచ్చట్లు:**

అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సోమవారం నందిగామ మండలంలోని నందిగామ గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల వరకు మంజూరు చేసి, దశలవారీగా వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

ఉచిత ఇసుకను పంపిణీ చేయాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు లబ్ధిదారులు ఎవరికి కూడా రూపాయి ఇవ్వనవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పదేళ్ల విరామం తర్వాత తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలవుతుండటం గమనార్హమన్నారు. ప్రతి గ్రామంలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్నదని పేర్కొన్నారు. లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకుని అవసరమైన సదుపాయాలను పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

# గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా భగవాన్ బీర్స ముండా వర్ధంతి...

**తెలంగాణ ముచ్చట్లు (నూగూరు)**
**వెంకటాపురం ములుగు జిల్లా**

మండలంలోనిగొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో బీర్స ముండా 125 వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.19వ శతాబ్దానికి చెందిన ఒక ప్రముఖ వనవాసీ ప్రజా నాయకుడు. ఆయన నేతృత్వంలో 19వ శాతాబ్దం లో చివరి సంవత్సరాల్లో ఉల్గులాన్ అనే పేరుతో ఒక గొప్ప ఉద్యమం నడిపించారనీ తెలిపారు.ముండా జనజాతి వారు బిర్సాను సాక్షాత్ భగవత్స్వరూపంగా భావిస్తారని గుర్తుచేశారు.

సుగుణా ముండా, కర్మీ హాతుల కుమారుడైన బిర్సా, 1875 నవంబర్ 18వ తేదీన ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారు. సాల్గా గ్రామంలో ప్రాథమిక విద్య తర్వాత ఆయన ఛైబాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుకున్నారనీ. ఆయన ఆ సమయంలో ఎప్పుడూ బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించేవారనీ అన్నారు.ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ప్రసంగిస్తూ ,ముండా జనజాతివారిని ఆంగ్లేయుల నుంచి విముక్తి చేసేందుకు ఒక ఉద్యమానికి నేతృత్వం వహించారని. కాలేజీలో, స్కూల్ లో జరిగే వక్తృత్వం, చర్చా కార్యక్రమాల్లో ఆయన ఎప్పుడూ వనవాసీల నీరు, అడవి, భూమి హక్కుల గురించి ఎంతో గట్టిగా వాదించేవారని తెలిపారు. ఆయన నేతృత్వంలో అనేక ఉద్యమాలు చేస్తూ 1900 జూన్ 9వ తేదీన బిర్సా తుది శ్వాస విడిచారని అన్నారు. ఆ విధంగా ఒక విప్లవాత్మకమైన జీవితం ముగిసిపోయింది. బిర్సా చేసిన పోరాటం వల్ల 1908లో చోటా నాగపూర్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది. నీరు, అడవి, భూమి పైన వారసత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రారంభమైన పోరాటాలు ఒక దాని తర్వాత ఒకటి కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన స్ఫూర్తితో ఈనాడు ఆదివాసి సమాజ ఉద్యమ బాట పట్టాల్సి ఉంటుందని చట్టాలు జీవోల అమలుకై పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎస్పి కార్యకర్తలు పర్శిక బాబూరావు పూనెం కృష్ణ కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో పంచాయితీ కార్యదర్శి మృతి

**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**



ఖమ్మం జిల్లా, పెనుబల్లి మండలం, వీ.ఎం.బంజర్ లో జాతీయ రహదారి పై ప్రైమరీ స్కూల్ ఎదురుగా సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని రామచంద్రరావు బంజర పంచాయితీ కార్యదర్శిగా బాణోత్ సోనాలి(33) విధులు నిర్వహిస్తున్నారు. సోనాలి కల్లూరు వైపు నుండి విధులకు హాజర్ అవ్వటానికి తన స్కూటీ పై పెనుబల్లి వస్తున్న క్రమం లో మృతురాలి వెనక వైపు నుండి లారీ వెళ్ళటంతో శరీర భాగాలు నుజ్జు నుజ్జు అవటంతో అక్కడికక్కేడే మరణించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# మానవత్వం చాటుకున్న ఆటోడ్రైవర్ షైక్ ఖదీర్

- ఆటో లో మరిచిపోయిన 12.5 తులాల బంగారం, నగదు తిరిగి ప్రయాణికునికి అందజేత..
- ఆటోడ్రైవర్ షైక్ ఖదీర్ ను అభినందించి, రివార్డ్ అందజేసిన. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**

మిస్సయిన బ్యాగును అందజేసిన పోలీసులు వివరాలలోని వెళ్లితే.. సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తండ్రి సత్యగౌడ్, నివాసం కల్హేర్ గ్రామం, మండలం. శుభకార్యానికై సంగారెడ్డి మల్కాపూర్ చౌరస్తాలో నివాసం ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చి తిరిగి కుటుంబ సభ్యులతో కలిసి కల్హేర్ వెళ్ళుటకు గాను ఈ రోజు తేది: 09.06.2025 నాడు ఉదయం అందాజ 8:00 గంటల సమయంలో మల్కాపూర్ చౌరస్తాలో ఆటో ఎక్కి సంగారెడ్డి కొత్తబస్ స్టాండ్ కు వచ్చి, బంగారు ఆభరణాలు, నగదు కలిగిన బ్యాగ్ ను ఆటో లో మరిచి వెళ్లిపోగా, కొంత సమయం తరువాత అదిగమనించిన ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ అట్టి బ్యాగ్ ను సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్ లో పోలీసులకు అందజేశాడు. తమ బ్యాగ్ మిస్ అయిందని గుర్తించిన సంఘగోని శ్రీనివాస్ గౌడ్ నేరుగా పోలీసు స్టేషన్ కు రాగా.., మిస్ అయిందనుకున్న బ్యాగ్ ను చూసి సంతోషించారు. ఆటో డ్రైవర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రయాణికులు మరిచిపోయిన పోగొట్టుకున్న తమ విలువైన బంగారం, నగదు కలిగిన బ్యాగ్ ను తిరిగి ప్రయాణికులకు అందించడంలో ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ తండ్రి లతీఫ్, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం నాలసాబ్ గడ్డ, సంగారెడ్డి టౌన్. మానవత్వాన్ని చాటుకున్నాడని. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఆటో డ్రైవర్ షైక్ ఖదీర్ ను అభినందించి, నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్ ప్రయాణిడు సంఘగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మైనార్టీలను పట్టించుకోని రేవంత్ రెడ్డి సర్కార్..

- మంత్రివర్గంలో మైనార్టీలకు స్థానం కల్పించాలేని రేవంత్ సర్కార్..
- మైనారిటీలకు ఈసారి కూడా మంత్రి వర్గంలో నిరాశే మిగిలింది..
- జిల్లా ముస్లిం మైనారిటీ ప్రొటెక్షన్ రైట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం

**మెదక్ జిల్లా బ్యూరో తెలంగాణ ముచ్చట్లు:**



తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ఈసారి కూడా ముస్లిం మైనారిటీ వర్గానికి నిరాశే మిగిలిందని జిల్లా ముస్లిం మైనారిటీ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీం అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా చోటు దక్కకపోవడంతో ముస్లిం మైనార్టీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారని మమ్మల్ని కేవలం ఓటు బ్యాంకు గా మాత్రమే వాడుకుంటున్నారని, సామాజిక సమీకరణాలలో భాగంగా ఒక్కరికి కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడంపై జిల్లా ముస్లిం మైనార్టీ ప్రొటెక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి యంఏ సలీ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనారిటీలకు అనేక పదవులు వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మైనారిటీలకు ఉప ముఖ్యమంత్రిగా ఉన్నత పదవులలో పెద్దపీట వేసిందని మా మైనార్టీ నాయకునికి మొదటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిని చేసి రెండవ ప్రభుత్వంలో హోంమంత్రిని చేసి మైనార్టీ నాయకులకు ఎమ్మెల్సీ రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ ల పదవులను అదేవిధంగా బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ నాయకత్వం లో రాష్ట్రస్థాయి పదవులను కూడా మైనార్టీ నాయకులకు ఇచ్చిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ముస్లిం మైనార్టీల ఓటులను దోచుకొని మాకు మంత్రివర్గంలో చోటు కల్పించకపోవడం చాలా సిగ్గుచేటు అని ఆయన తెలిపారు.

# ఏసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఎఫ్ఐ నాయకులు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

హనుమకొండకు ఇటీవలగా బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) నరసింహ రావును సోమవారం ఎస్ఎఫ్ఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్, కాకతీయ విశ్వవిద్యాలయ అధ్యక్షుడు చెన్నూరు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం-10- జూన్ 2025

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: హొళ్ళిపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# నేడు షాద్ నగర్‌లో జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

- హాజరుకానున్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్

**షాద్ నగర్,తెలంగాణ ముచ్చట్లు:**



జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం సందర్భంగా జూన్ 10న ఉదయం 9 గంటలకు షాద్ నగర్ ఈడెన్ ఫంక్షన్ హాల్‌లో సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్ షాద్ నగర్ రానున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పట్టణ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈడెన్ ఫంక్షన్ హాల్ వరకు పాదయాత్రగా ర్యాలీ జరగనుంది. అనంతరం సమావేశాలు, వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా విభాగం సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పార్టీ తరపున కోరడం జరిగింది.




# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు...!

## ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు

- మొదటి విడతలో బహుపేదోళ్లకు ఇచ్చాం
- మిగిలిన విడతల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తాం
- ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.



# అల్వాల్ గ్రామం లో బాలల పరిరక్షణ కమిటీ సమావేశం


**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం అల్వాల్ గ్రామంలోని ఆంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఉదయం చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (బాలల పరిరక్షణ కమిటీ) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో 0 నుండి 18 ఏళ్ల వయస్సు కలిగిన బాలల ఆరోగ్య, విద్య మరియు సంక్షేమం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్చ జరిగింది.ప్రత్యేకంగా బాలల హక్కులు, రక్షణ, మరియు పాఠశాల వయస్సులో ప్రతి పిల్లవాడికి విద్యావకాశాలు కల్పించాలన్న అంశాలపై అవగాహన కల్పించడమైంది.అలాగే బాలలపై ఏదైనా వేధింపులు,హింస జరిగితే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆంగన్‌వాడీ టీచర్ రామాదేవి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజనేయులు,ఉపాధ్యాయులు రామకృష్ణ, శ్రీనివాస్ మరియు అనేక మంది తల్లులు, బాలికలు, బాలురు పాల్గొన్నారు.ఈ సందర్బంగా పిల్లలు ఆరోగ్యంగా,భద్రంగా, మరియు విద్యాబోధనలో ముందుండేలా సమాజం అందరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు.

## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కి శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా నూతనంగా మంత్రి పదవి పొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, మరియు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీలో.పార్టీ కోసం పనిచేసే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ కి మంత్రి పదవి ఇస్తామని ప్రకటించి నేడు ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇచ్చి తన నిబద్ధతను నిరూపించుకున్నారని ఆయన అన్నారు.





# కొరిపల్లి శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆయన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లి కి మంత్రి బొక్కే ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాన్నికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి ఆశీస్సులు ఎప్పుడూ తన పై ఉండాలని శ్రీనివాస్ కోరారు అందుకు మంత్రి నవ్వుతూ భుజం తట్టారు అనంతరం తంబూరు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు తెలంగాణ మాదిగ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిశాల వెంకన్న దండోరా జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు జంగం ఆలేటి చినగంగు డక్కల సంఘం జిల్లా అధ్యక్షుడు అంతోని సురేష్ నాయకులు జంగం నగేష్ కొండపల్లి మధు వెంకన్న చెరుకుపల్లి భద్రయ్య గంగు చిన్న నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వాలి

**అజ్మీర సీతారాం నాయక్ డిమాండ్**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణలో లంబాడీలకు మంత్రి పదవి కేటాయించకపోవడాన్ని మాజీ పార్లమెంట్ సభ్యుడు అజ్మీర సీతారాం నాయక్ తీవ్రంగా తప్పుబట్టారు. లంబాడీలు రాష్ట్ర గిరిజన జనాభాలో కీలక భాగమైనా వారిని మంత్రి పదవికి విరమించడాన్ని తీరని అన్యాయంగా అభివర్ణించారు.

దేశవ్యాప్తంగా సుమారు 12 కోట్ల మందికి పైగా ఉన్న బంజారాల వర్గంలో లంబాడీలు ప్రధానంగా ఉంటారని, తెలంగాణలో సుమారు ఏడున్నర శాతం గిరిజన జనాభా లంబాడీలేనని ఆయన పేర్కొన్నారు. 69 శాసనసభ నియోజకవర్గాల్లో ఈ వర్గానికి ప్రాతినిధ్యం ఉన్నా ప్రభుత్వం వారి మనోభావాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు.

తెలంగాణ సాధన ఉద్యమానికి బంజారాల పాత్ర మరచిపోలేనిదని గుర్తుచేసిన నాయక్, "గతంలో లంబాడీలు మంత్రులుగా ఉన్నా ఇప్పుడు మాత్రం వారిని పూర్తిగా పక్కనపెట్టారు" అని పేర్కొన్నారు. మూడు మంత్రివర్గ ఖాళీలు ఉన్నప్పటికీ ఒక లంబాడి వ్యక్తికి అవకాశం ఇవ్వకుండా అన్యాయం చేయడాన్ని ఆయన గట్టిగా వ్యతిరేకించారు. లంబాడీ వర్గానికి చెందిన విద్యావంతులు, అనుభవజ్ఞులు ఉన్నప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని పేర్కొంటూ, ఇప్పటికైనా ప్రభుత్వం తన తప్పును సరిచేసుకుని లంబాడీ వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా వర్ధన్నపేట నియోజకవర్గంలోని 13 డివిజన్లకు చెందిన సుమారు 750 మందికి ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.


ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇల్లు మంజూరు చేస్తామని, ఒక్కో ఇంటికి నాలుగు విడతల్లో రూ.5 లక్షలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో రూ.175 కోట్లతో 3,500 ఇండ్లు నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, రాజకీయాలకు అతీతంగా జరిగిందని పేర్కొంటూ, డబ్బు తీసుకుని ఇల్లు మంజూరు చేసినట్లు గుర్తించినవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదలకు ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అర్హులైనవారికి ఇళ్లు మంజూరవుతున్నాయని చెప్పారు. గతంలో పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డులు, గ్యాస్ కనెక్షన్లు, విద్యుత్, ఇతర పథకాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజీవ్ వికాసం పథకం ద్వారా మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపిక గ్రామస్థుల సమక్షంలో, పారదర్శకంగా జరిగిందని చెప్పారు. లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే నాగరాజులకు కృతజ్ఞతలు తెలిపారు.




# పీహెచ్డీ ప్రవేశ పరీక్షలో 5వ ర్యాంక్ సాధించిన సతీష్ కుమార్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్డీ ప్రవేశ పరీక్షల్లో 5వ ర్యాంకు సాధించిన పెద్దమందడి మండలం దొడగుంట పల్లి గ్రామానికి చెందిన సతీష్ కుమార్. పీహెచ్డి ప్రవేశ లో 5వ ర్యాంక్ సాధించడం గొప్ప విజయమని చెప్పవచ్చు. దొడగుంటపల్లి గ్రామానికి చెందిన సతీష్ కుమార్ పీహెచ్డీ లో ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసి, గ్రామానికే గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజాసేవకు తోడ్పడాలని గ్రామ యువత, గ్రామస్తులు ఆకాంక్షించారు.

# మాదిగల పక్షపాతి సిఎం రేవంత్ రెడ్డి

- మాదిగ సామాజిక వర్గానికి మంత్రి పదవి కల్పించిన సిఎం రేవంత్‌కు కృతజ్ఞతలు

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**



రాష్ట్ర మంత్రివర్గంలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు రడపాక డానియల్ కృతజ్ఞతలు తెలిపారు. మాదిగ కులానికి చెందిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మంత్రిగా నియమించడాన్ని ఆయన హర్షించారు.మాదిగలకు సంక్షేమం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటిలాగే పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టానికి కట్టుబడి, గత పాలనలో దుర్గతికి గురైన మాదిగలకు అన్ని స్థాయిల్లో అవకాశాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని వివరించారు. మాదిగ సామాజిక వర్గానికి మరింత ప్రాతినిధ్యం కల్పించేందుకు శ్రమించిన మాదిగ ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కాల్వపల్లి సత్యనారాయణ, మందుల సామ్యూల్, లక్ష్మి కాంతారావు, కాల యాదయ్య తదితరుల కృషిని అభినందించారు. రానున్న రోజుల్లో మిగిలిన మాదిగ ఎమ్మెల్యేలకు కూడా ప్రభుత్వ బాధ్యతలు ఇవ్వాలని కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి..

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- విపత్తుల నిర్వహణపై ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.

గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు. పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.

గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టి మేటిరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు.

విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు. కొత్తగూడెం 6వ బేటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# అర్జీలు వెంటనే పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**


ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.

ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కోణిజెర్ల మండలం కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏ+ గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010లో మరణించారని, గతంలో తమకు ఆపద్భాంధు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాల ఏర్పాటు...



- రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క)

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు,:**




పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు.

సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సిఎస్ కే. రామ కృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.

మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.

సమీక్షలో సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగంలోకి రావాలని అన్నారు.

100 శాతం పిల్లలు బడులలో ఎన్ రొల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు. 10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్ధవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు.

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం

నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్లు స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారుల తో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.

నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఠాణేలో రైలు ప్రమాదం



(మొదటి పేజీ తరువాయి)

ముంబ్రా రైల్వే స్టేషన్ వద్ద ఈ రెండు రైళ్లు ఒకేసారి పక్కపక్క పట్టాలపై మలుపు తిరుగుతుండగా ఒక రైలులో ద్వారాలకు వేలాడుతూ ప్రయాణిస్తున్న వారి బ్యాక్ప్యాక్లు ఎదురుగా వస్తున్న రైలులో ఇదే స్థితిలో ఉన్న వారి బ్యాక్ప్యాక్లతో రాసుకుపోవడంతో ప్రమాదం సంభవించిందని పోలీసులు తెలిపారు. కాసర వైపు వెళ్తున్న రైలు గార్డు ప్రయాణికులు జారిపడిన విషయాన్ని గుర్తించి రైల్వే ఉన్నతాధికారులను అప్రమత్తం చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. రైలు నుంచి జారిపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. అందులో నలుగురు అప్పటికే ప్రాణాలు కోల్పోయారని పోలీసులు తెలిపారు. మృతులను కేతన్ సరోజ్, రాహుల్ గుప్తా, మయూర్ షా, ఠాణె ప్రభుత్వ రైల్వే పోలీసు కానిస్టేబుల్ విక్కీ ముఖ్యాద్గా గుర్తించారు. ఈ ప్రమాద నేపథ్యంలో కొత్త సబర్బన్ రైళ్లకు ఆటోమెటిక్గా మూసుకునే ద్వారాలు ఏర్పాటు చేయాలని రైల్వేశాఖ నిర్ణయించింది. పాత రైళ్లకు సైతం ఈ సదుపాయం కల్పించనున్నారు.

## పెంచిన బస్పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



పేదలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో ఇంత పెద్దఎత్తున ఛార్జీలు పెంచడం ప్రభుత్వానికి, టీజీ ఆర్టీసీ సంస్థకు తగదు. తక్షణమే పెంచిన బస్పాస్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు మహలక్ష్మి పేరుతో ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణమంటూనే, మరో ప్రక్క ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి చిన్నచిన్న పనులు చేసుకునే వారిపై ఈ చార్జీలు పెనుభారమౌతాయి. ఇప్పటికే నిత్యావసర ధరలతో సతమతమౌతున్న పేద కుటుంబాలపై అదనపు భారం పడుతుంది. బస్పాస్ ఛార్జీలను పెంచడమంటే ఒకచేత్తో కొంత ఇచ్చినట్టే ఇచ్చి, మరోచేత్తో అందినంత దోచుకోవడమే.

# ఇది మామూలు ఆకు కాదు వందల రోగాలకు చెక్‌పెట్టే దివ్యౌషధం..!




మునగాకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఈజీగా బరువు తగ్గుతారు. అంతేకాదు.. మునగాకు వాడకంతో కొవ్వు కణాలు సులభంగా కరిగిపోతాయి. ఏదో ఒక రూపంలో తరచూ మునగాకులను తినడం వల్ల లివర్, శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి డిటాక్స్ అవుతాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. మునగ చేసే మేలు దాదాపు అందరికీ తెలిసిందే.! చాలా మంది మునగ కాయలను ఎక్కువగా ఉపయోగిస్తారు. మునగ కాయలతో పప్పు, సాంబార్, కూరలు తయారు చేస్తుంటారు. మునగలోని ఔషధ గుణాలు, పోషకాల వల్ల 300లకు పైగా రోగాలను అంతం చేసే శక్తి ఉందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, మునగ ఆకులతో కూడా అంతే ప్రయోజనం ఉంటుందని మీకు తెలుసా..? తరచూ మునగాకు మీ ఆహారంలో భాగంగా తీసుకోవటం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చు అంటున్నారు నిపుణులు. మునగాకులో ఏ, బీ, సీ విటమిన్లుంటాయి. క్యాల్షియం, పొటాషియం, ఐరన్ మెగ్నీషియం, ఫాస్ఫరస్ కూడా ఉంటాయి. తరచూ తింటే చాలా మంచిది. రోజూ కూరల్లో వేసుకుంటే ఇంకా మంచిది. విటమిన్ జ అధికంగా ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. దీంతో సాధారణ దగ్గు, జలుబు నుంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. కంటి చూపు మెరుగుపరచుకోవడానికి.. ఎప్పటికి సైట్ రాకుండా ఉండడానికి కూడా ఈ ఆకు ఎంతో ఉపయోగపడుతుంది. మునగాకుల్లో అధిక మొత్తంలో క్యాల్షియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి మన శరీరంలోని ఎముకలు, దంతాలకు ఎంతో మేలు చేస్తాయి. మునగాకు రోజూ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. మునగాకుల్లో ఉండే, అనేక సమ్మేళనాలు మీలో కొలెస్ట్రాల్‌ను, బీపీని తగ్గిస్తాయి. మునగాకుల్లో పొటాషియం, క్యాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. కండరాల పనితీరు మెరుగు పడుతుంది. ఐరన్ కంటెంట్ అధికంగా ఉండి హీమోగ్లోబిన్ పెంచుతుంది. రోజు మునగాకు తినడం వల్ల.. రక్తంలో షుగర్ స్థాయిలను నియంత్రిస్తుంది. కాల్షియం అధికంగా ఉండి ఎముకలకు బలం కలిగిస్తుంది. వారానికి కనీసం మూడుసార్లు మునగాకు కూరను ఆహారంగా తీసుకోండి. ఇది సహజ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. మునగాకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది.

## సమ్మర్‌లో తరచూ తలనొప్పి రావడానికి కారణాలు..



వేసవిలో చాలామందికి తరచూ తలనొప్పి వస్తుంటుంది. అయితే, దానిని ట్రిగర్ చేసే అంశాలు ఏంటో తెలిస్తే, నివారణ ఈజీ అవుతుంది. అందుకే సమ్మర్ ఎక్కువగా వచ్చే తలనొప్పికి గల కారణాలేంటో జాగ్రత్తగా గ్రహించినట్టయితే.. సమ్మర్‌లో ఎక్కువగా డీహైడ్రేషన్ వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వేసవిలో చాలామందికి తరచూ తలనొప్పి వస్తుంటుంది. అయితే, దానిని ట్రిగర్ చేసే అంశాలు ఏంటో తెలిస్తే, నివారణ ఈజీ అవుతుంది. అందుకే సమ్మర్ ఎక్కువగా వచ్చే తలనొప్పికి గల కారణాలేంటో జాగ్రత్తగా గ్రహించినట్టయితే.. సమ్మర్‌లో ఎక్కువగా డీహైడ్రేషన్ వల్ల తలనొప్పి వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. దానిని తగ్గించుకోవడానికి హైడ్రేటెడ్?గా ఉండాలి. ఎక్కువ చెమట రావడం, ఫ్లూయిడ్స్ బయటకు వెళ్లడం వల్ల కూడా తలనొప్పి వస్తాయి. నేరుగా సన్?లైట్ పడడం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. హీట్ రిలేటెడ్?గా తలనొప్పి వస్తాయి. రక్తంలో షుగర్ లెవెల్స్ డ్రాప్ అయినప్పుడు కూడా తలనొప్పి వస్తాయి. సమ్మర్?లో వేడి వల్ల నిద్ర సమస్యలు వస్తాయి. వీటివల్ల కూడా తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. సైనస్ సమస్య ఉన్నవారికి దుమ్ము, కాలుష్యం.. సమ్మర్?లో గాలి వల్ల కూడా తలనొప్పి వస్తుంది. వేడి ఎక్కువగా ఉండడం వల్ల కొందరు కెఫిన్? తీసుకోవడం తగ్గిస్తారు. దీనివల్ల కూడా తలనొప్పి వస్తుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ ఇంబ్యాలెన్స్ అవ్వడం వల్ల కూడా తలనొప్పి వస్తుంది. స్క్రీన్ టైమ్ ఎక్కువగా ఉంటే కూడా తలనొప్పి వస్తుంది.


## స్త్రీలు వెండి పట్టీలు ధరించే సంప్రదాయం వెనుక.. సైంటిఫిక్ రీజన్



భారతీయ సంస్కృతిలో స్త్రీ అలంకరణలకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది, నుదిటి నుంచి కాలి వేళ్ళ వరకూ రకరకాల రకరకాల ఆభరణాలను ధరిస్తారు. వీటిల్లో వేటికవే ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉన్నాయి. ముఖ్యంగా స్త్రీలు ధరించే పట్టీలు, అది కూడా వెండి పట్టీలను ధరించడం కేవలం అది ఒక సంప్రదాయం మాత్రమే కాదు.. దాని వెనుక లోతైన ఆధ్యాత్మికత, శాస్త్రీయ కారణాలు దాగి ఉన్నాయి. భారతీయ సంప్రదాయాలలో.. స్త్రీ, పురుషులు ధరించే ప్రతి ఆభరణానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా మహిళలకు అందాన్ని, ప్రత్యేకతను ఇచ్చేవి వెండి పట్టీలను ధరించడం. స్త్రీలు చిన్న పెద్ద అనే తేడా లేకుండా తమ పాదాలకు వెండి పట్టీలను ధరించడం తరచుగా కనిపిస్తుంది. భారతీయ సంప్రదాయంలో బంగారాన్ని లక్ష్మీదేవి రూపంగా భావిస్తారు. కనుక పసిడి తోచేసిన నగలను పాదాలకు ధరించరు. అయితే పాదాలకు వెండి పట్టీలు ధరించడం గౌరవనీయమైన ఆచారంగా పరిగణించబడుతుంది. ఎందుకంటే ఇది అలంకరణ లో ఒక భాగం మాత్రమే కాదు.. దాని వెనుక అనేక మతపరమైన, శాస్త్రీయ, ఆయుర్వేద కారణాలు ఉన్నాయి. అదృష్టానికి చిహ్నం హిందూ మతంలో వెండి పట్టీలను ధరించడం అదృష్టానికి చిహ్నంగా భావిస్తారు. ముఖ్యంగా పెళ్ళైన స్త్రీల వైవాహిక జీవిత ఆనందానికి సంకేతం. వీటిని ధరించడం వల్ల ఇంటికి ఆనందం, శ్రేయస్సు, సంతోషం వస్తాయి. సానుకూల శక్తి ప్రసారం వెండిని చల్లదనం, శాంతి, స్వచ్ఛతకు చిహ్నంగా భావిస్తారు. వెండి పట్టీలు ధరించడం వల్ల ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుందని.. ప్రతికూల శక్తులు తొలగిపోతాయని నమ్ముతారు. పట్టీల గలగల అనే మధురమైన శబ్దం పర్యావరణాన్ని శుద్ధి చేస్తుంది. మనసుకు ప్రశాంతతను అందిస్తుంది. చంద్రుడికి, శుక్ర గ్రహానికి సంబంధం జ్యోతిషశాస్త్రం ప్రకారం వెండి చంద్రునికి, శుక్ర గ్రహానికి నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. చంద్రుడు మనస్సుకు కారకుడు, శాంతిని అందిస్తాడు. అయితే శుక్రుడు ప్రేమ, అందం, కళ, వైవాహిక ఆనందానికి కారకుడు. వెండి పట్టీలు ధరించడం వల్ల ఈ గ్రహాలు బలపడతాయి. అప్పుడు వివాహ జీవితంలో మాధుర్యం, శ్రేయస్సును తెస్తాయి. శక్తి పరిరక్షణ శాస్త్రీయ ప్రాముఖ్యత, ఆరోగ్య ప్రయోజనాలు శరీర శక్తి పాదాల ద్వారా బయటకు వస్తుందని నమ్ముతారు. వెండి పట్టీలు ధరించడం ద్వారా ఈ శక్తి శరీరం లోపల ఉంటుంది. ఇది శరీరంలో సానుకూల శక్తి ప్రవాహాన్ని పెంచుతుంది.రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది చీలమండలు దగ్గర పట్టీలను ధరించడం వల్ల పాదాలలోని కొన్ని బిందువులపై ఒత్తిడి పడుతుంది. ఇవి ఆక్యుప్రెషర్ సూత్రంపై పనిచేస్తాయి. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. పాదాలలో వాపు, నొప్పి మొదలైన సమస్యలను తగ్గిస్తుంది.హార్మోన్ల సమతుల్యత వెండి పట్టీలను ధరించడం వల్ల మహిళల హార్మోన్ల సమతుల్యత కాపాడుతుందని, ఇది ఋతు సమస్యలు, ఇతర హార్మోన్ల అసమతుల్యతల నుంచి ఉపశమనం కలిగిస్తుందని అనేక పరిశోధనలు వెల్లడిరచాయి.

# చలిగా ఉంటుందా..? అయితే జాగ్రత్త.. ?

మీ శరీర శక్తి మారే రేటును మెటబాలిజం అంటారు. ఇది మందగిస్తే మీరు అలసటగా ఉండడం, బరువు పెరగడం లాంటి సమస్యలు వస్తాయి. మీ మెటబాలిజం సరిగా పని చేయడం లేదని సూచించే ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి. మన శరీరంలో శక్తి మారే ప్రక్రియను మెటబాలిజం అంటారు. ఇది మనం తీసుకునే ఆహారాన్ని శక్తిగా మార్చి, దాన్ని వాడుకుంటుంది. కానీ ఈ ప్రక్రియ సరిగా పని చేయకపోతే చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. మీ శరీరం కేలరీలను సరిగా ఖర్చు చేయకపోతే.. మీరు చాలా సార్లు అలసటగా ఉండటం, బరువు పెరగడం లేదా తగ్గడం లాంటి సమస్యలు ఎదురవవచ్చు. తక్కువ ఆహారం తీసుకుంటూ కూడా బరువు పెరగడం.. మీరు గతంలో లాగే ఆహారం తీసుకుంటున్నప్పటికీ బరువు పెరుగుతున్నట్లయితే ఇది మెటబాలిజం నెమ్మదించడం వల్ల కావచ్చు. మీ శరీరం కేలరీలను ఖర్చు చేయకపోవడం వల్ల శరీరంలో కొవ్వు పెరుగుతుంది.ఎప్పుడూ అలసటతో ఉండటం.. ఉదయం లేచినప్పుడు అలసటగా ఉంటే లేదా రోజంతా తలనొప్పి, శక్తి తక్కువగా అనిపిస్తే, మీ శరీరం శక్తిని సరిగ్గా తయారు చేయడం లేదని అర్థం.శరీరం ఎప్పుడూ చల్లగా అనిపించడం.. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడంలో మెటబాలిజం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు తరచుగా చలి అనిపిస్తే మీ మెటబాలిజం వేగం తగ్గిందని అర్థం. అరుగుదలలో సమస్యలు.. కడుపులో అసౌకర్యం, తరచూ మలబద్ధకం రావడం, అరుగుదల సరిగా జరగకపోవడం లాంటివి మెటబాలిజం నెమ్మదించిందని గుర్తించవచ్చు. చర్మం పొడిగా మారడం, జుట్టు ఊడిపోవడం.. మెటబాలిజం తగ్గితే శరీరంలోని రక్త ప్రసరణ తగ్గి చర్మం జుట్టు ఆరోగ్యం తగ్గుతుంది. అందువల్ల చర్మం పొడిగా మారడం, జుట్టు తక్కువగా పెరగడం లేదా ఊడిపోవడం జరుగుతుంది.మనస్సు బలహీనపడటం, అలసటగా అనిపించడం.. శక్తి సరిగా ఉంటే మనస్సు చురుకుగా, ఎక్కువసేపు శ్రద్ధ పెట్టగలుగుతుంది. అలసటతో పాటు, మతిమరుపు, శ్రద్ధ పెట్టలేకపోవడం లాంటివి మెటబాలిజం తక్కువగా ఉండటం వల్ల వస్తాయి. తక్కువ సమయంలోనే మళ్లీ చక్కెర, కార్బోహైడ్రేట్లు తినాలని అనిపించడం.. మీరు తరచుగా తీపి పదార్థాలు, పిండి పదార్థాల కోసం ఎక్కువగా కోరుకుంటే శరీరం త్వరగా శక్తి కోసం ఆరాటపడుతోందని అర్థం.విశ్రాంతి సమయంలో కూడా గుండె స్పందన తక్కువగా ఉండటం.. సాధారణ వ్యక్తి కంటే విశ్రాంతి సమయంలో కూడా గుండె స్పందన నెమ్మదిగా ఉంటే ఇది శరీర శక్తి మారే ప్రక్రియలో సమస్యలు ఉన్నట్లు చెప్పవచ్చు.మానసిక ఒత్తిడి, నిరాశగా అనిపించడం.. మెటబాలిజానికి సంబంధించిన హార్మోన్లు మానసిక స్థితిని ప్రభావితం చేస్తాయి. అవి సరిగ్గా పనిచేయకపోతే ఒత్తిడి, దుఃఖ భావాలు పెరిగే అవకాశం ఉంటుంది.సమతుల్య



ఆహారం తీసుకోండి.. మీ శరీరానికి సరిపడా పోషకాలు, ప్రోటీన్, పీచు పదార్థాలు, ఆరోగ్యకరమైన కొవ్వులను అందించే ఆహారం తినండి. కేలరీలను బాగా తగ్గించడం మంచిది కాదు.ప్రతిరోజూ చిన్న చిన్న వ్యాయామాలు.. ఎక్కువగా నడవండి, నిలబడండి, కాళ్ళను, చేతులను తరచూ కదిలించండి. చిన్న చిన్న వ్యాయామాలు కూడా శక్తిని పెంచుతాయి.కండరాల బలం పెంచే వ్యాయామాలు చేయండి..కండరాలు ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తాయి. కాబట్టి బరువులు ఎత్తడం, రెసిస్టెన్స్ ట్రైనింగ్ లాంటి వ్యాయామాలు చేయడం వల్ల మీ మెటబాలిజం వేగం పెరుగుతుంది. తగినంత నిద్ర.. రోజుకు కనీసం 7 నుండి 9 గంటల నిద్ర అవసరం. బాగా నిద్రపోకపోతే మెటబాలిజంను నియంత్రించే హార్మోన్లు సమతుల్యం తప్పుతాయి.మానసిక ఒత్తిడిని తగ్గించండి.. దీర్ఘకాలిక ఒత్తిడి కార్టిసోల్ హార్మోన్ ను పెంచి శరీరంలో కొవ్వు పెరగడానికి కారణమవుతుంది. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు చేస్తూ ఒత్తిడిని తగ్గించుకోండి. మీ మెటబాలిజం సరిగా పని చేయడం వల్ల మీరు మంచి ఆరోగ్యంతో, శక్తివంతంగా జీవించగలుగుతారు. ఈ సూచనలను పాటించడం ద్వారా మీ శరీర శక్తి మారే ప్రక్రియ మెరుగవుతుంది. ఎప్పటికప్పుడు మీ శరీరం ఎలా ఉందో గమనించి.. అవసరమైతే వైద్య సలహా తీసుకోవడం మంచిది.

## మామిడి ఆకులతో మెరిసే చర్మం...!

పండ్లలో రారాజు మామిడి.. మామిడి పండు రుచి మనందరికీ తెలుసు.. మామిడి పండ్ల సీజన్ వచ్చిందంటే చాలు.. మార్కెట్లో అనేక రకాలైన మామిడి పండ్లు నోరూరిస్తుంటాయి. అయితే, మామిడి పండ్లు కేవలం రుచి, సువాసన, మాత్రమే కాదు.. మంచి ఆరోగ్యం కూడా అంటున్నారు పోషకాహార నిపుణులు.పండ్లలో రారాజు మామిడి.. మామిడి పండు రుచి మనందరికీ తెలుసు.. మామిడి పండ్ల సీజన్ వచ్చిందంటే చాలు.. మార్కెట్లో అనేక రకాలైన మామిడి పండ్లు నోరూరిస్తుంటాయి. అయితే, మామిడి పండ్లు కేవలం రుచి, సువాసన, మాత్రమే కాదు.. మంచి ఆరోగ్యం కూడా అంటున్నారు పోషకాహార నిపుణులు. అంతేకాదు. ఇక్కడ మరో ముఖ్య విషయం ఏంటంటే.. మామిడి కాయలు, పండ్లు మాత్రమే కాదు.. మామిడి ఆకులు కూడా అద్భుతమైన ప్రయోజనాలు కలిగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మామిడి ఆకులు మచ్చలేని, కాంతివంతమైన చర్మాన్ని అందించడంలో అద్భుత ఔషధంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. వేసవిలో వస్తున్న చర్మ సమస్యలను నివారించడానికి ఈ ఆకులు ఎంతో ఉపయోగడతాయి. మామిడి ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ చర్మం స్వచ్ఛత, చర్మంపై ట్యాన్‌ను తొలగించేలా పని చేస్తాయి. చర్మం ఏర్పడే మచ్చలను దూరం చేస్తాయి. ఇందుకోసం మామిడి ఆకులను ఫేస్ మాస్క్‌గా ఉపయోగించండి.



# అక్వేరియం వలన అదృష్టమే కాదు..



ఇంట్లో చేపల తొట్టి..(చేపల అక్వేరియం) పెట్టుకోవడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. సానుకూల శక్తికి చిహ్నం కూడా.. అంతేకాదు ఇంట్లో చేపల అక్వేరియం ఉండటం కంటికి ఆహ్లాదకరంగా ఉంటుంది. ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. అక్వేరియం ఇంటిని అందంగా అందంగా కనిపించేలా చేస్తుంది. నిస్తేజమైన ప్రకాశాన్ని తొలగిస్తుంది. అయితే ఇంట్లో చేపల అక్వేరియం పెట్టుకోవడానికి వాస్తు నియమాలున్నాయి. వాస్తు శాస్త్రంలో ఇంటి వాతావరణాన్ని సానుకూలంగా, ప్రశాంతంగా, సంపన్నంగా ఉంచడానికి కొన్ని ప్రత్యేక చర్యలు సూచించబడ్డాయి. వాటిలో ఒకటి ఇంట్లో చేపల అక్వేరియం ఉండటం. ఇది శుభం, సానుకూల శక్తికి చిహ్నంగా పరిగణించబడుతుంది. అక్వేరియం సరైన దిశలో, నియమాల ప్రకారం ఉంచినట్లయితే ఇంట్లో సంపద, ఆనందం, శ్రేయస్సు , అదృష్టాన్ని పెంచుతుంది. ప్రతికూల శక్తి తగ్గింపు: చేపల అక్వేరియంలో నీటి మూలకం ఉంటుంది. ఇది మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇంటి నుంచి ప్రతికూల శక్తిని బయటకు వెళ్ళేలా చేస్తుంది.సంపద, శ్రేయస్సు పెరుగుదల: నీటి కదలిక , చేపల సందడి ఇంట్లో లక్ష్మీదేవికి చిహ్నంగా పరిగణించబడతాయి. కనుక ఇంట్లో ఫిష్ అక్వేరియం ఉండడం వలన ఆర్థిక వృద్ధికి దారితీస్తుంది.శుభ సంకేతం: చేపల కదలిక ఇంట్లో చురుకుదనం , పెరుగుదలను సూచిస్తుంది. అదే సమయంలో ఒకవేళ చేప చనిపోతే అది ఇంట్లోని ఏర్పడిన పెద్ద ఇబ్బందిని అదే తీసుకుందని నమ్ముతారు.ప్రశాంతత: ఫిష్ అక్వేరియం ఉన్న చోట మనసుకు శాంతి లభిస్తుంది. మనసుకి ఏకాగ్రతను అందిస్తుంది, తద్వారా కుటుంబంలో మానసిక సమతుల్యతను కాపాడుతుంది. ఈశాన్య కోణం: ఇది అత్యంత శుభప్రదమైన దిశగా పరిగణించబడుతుంది. ఈ దిశలో అక్వేరియం ఉంచడం వల్ల ఇంట్లో మానసిక ప్రశాంతత, ఆరోగ్యం, సంపద లభిస్తాయి. ఉత్తర దిశ: ఇది నీటి మూలకం దిశ ,.ఇక్కడ అక్వేరియం ఉంచడం వల్ల కెరీర్ , వ్యాపారంలో విజయం లభిస్తుంది. దక్షిణ దిశ: ఇది అగ్ని మూలక దిశ. నీటి మూలకమైన చేపల తొట్టిని ఇక్కడ ఉంచడం వల్ల ఇంట్లో ఉద్రిక్తత, కుటుంబ సభ్యుల మధ్య వివాదం, ఆర్థిక నష్టం సంభవించవచ్చు.నైరుతి దిశ: ఈ దిశలో అక్వేరియం ఉంచడం వల్ల ఇంటి సమతుల్యత దెబ్బతింటుంది. స్థిరత్వంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.దానిని బెడ్ రూమ్, వంటగదిలో ఉంచవద్దు: చేపల అక్వేరియం నీటి మూలకం కనుక ఈ ప్రదేశాల్లో పెట్టడం వలన వైవాహిక జీవితంలో ఆటంకాలు ఏర్పడతాయి. ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. చేపల సంఖ్య: చేపల సంఖ్యను ఎల్లప్పుడూ బేసిగా ఉంచండి. అంటే 7, 9 లేదా 11 లాగా. ముఖ్యంగా 8 బంగారు చేపలు, 1 నల్ల చేప శుభప్రదంగా భావిస్తారు. నల్ల చేప ప్రతికూల శక్తిని గ్రహిస్తుంది. నీటిని శుభ్రంగా ఉంచండి: అక్వేరియంలోని నీరు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి. మురికి నీరు ప్రతికూల శక్తిని వ్యాపింపజేస్తుంది. చేపలను జాగ్రత్తగా చూసుకోండి : జబ్బుపడిన లేదా చనిపోయిన చేపలను వెంటనే తొలగించి కొత్త వాటిని కొత్తవాటితో రీప్లేస్ చేయండి. ప్రతిరోజూ వీక్షించండి: అక్వేరియంను క్రమం తప్పకుండా వీక్షించడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇది మానసిక ప్రశాంతతను తెస్తుంది. లైటింగ్ నిర్వహించండి: అక్వేరియంలో లేత నీలం రంగు కాంతిని శుభప్రదంగా భావిస్తారు. ఇది నీటి మూలకాన్ని చురుకుగా ఉంచుతుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# క్రికెట్ హిస్టరీలో బ్రేక్ చేయలేని 10 ప్రపంచ రికార్డులు..

క్రికెట్ చరిత్రలో ఈ ఆట ఆనందాన్ని రెట్టింపు చేసిన దిగ్గజ బ్యాట్స్‌మెన్స్, బౌలర్లు చాలా మంది ఉన్నారు. ఈ దిగ్గజ బ్యాట్స్‌మెన్స్, బౌలర్లు ఇప్పటికీ బద్దలు కొట్టాలని కలలు కంటున్న భారీ ప్రపంచ రికార్డులు ఎన్నో ఉన్నాయి. క్రికెట్ ప్రపంచంలో బ్రేక్ చేయలేని దాదాపు అసాధ్యం అయిన 10 ప్రపంచ రికార్డులు ఉన్నాయి. క్రికెట్ చరిత్రలో ఈ ఆట ఆనందాన్ని రెట్టింపు చేసిన దిగ్గజ బ్యాట్స్‌మెన్స్, బౌలర్లు చాలా మంది ఉన్నారు. ఈ దిగ్గజ బ్యాట్స్‌మెన్స్, బౌలర్లు ఇప్పటికీ బద్దలు కొట్టాలని కలలు కంటున్న భారీ ప్రపంచ రికార్డులు ఎన్నో ఉన్నాయి.







1. క్రికెట్‌లో 61760 పరుగులు: ఇంగ్లండ్ దిగ్గజ బ్యాట్స్‌మన్ సర్ జాక్ హాబ్స్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మొత్తం 61760 పరుగులు చేశాడు. సర్ జాక్ హాబ్స్ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం. జాక్ హాబ్స్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 199 సెంచరీలు, 273 హాఫ్ సెంచరీలు సాధించి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ కాలంలో సగటు 50.70గా ఉంది. సర్ జాక్ హాబ్స్ 1908 జనవరి 1న ఆస్ట్రేలియాతో తన మొదటి టెస్ట్ మ్యాచ్ ఆడాడు. సర్ జాక్ హాబ్స్ 61 టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌ల్లో 5,410 పరుగులు చేసి 15 సెంచరీలు, 28 హాఫ్ సెంచరీలు చేశాడు.

2. బ్రాడ్‌మాన్ సగటు 99 పరుగులు: క్రికెట్ చరిత్రలో దిగ్గజ బ్యాట్స్‌మన్, ఆస్ట్రేలియాకు చెందిన డొనాల్డ్ బ్రాడ్‌మాన్ తన జీవితంలో కేవలం 52 టెస్ట్ మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. కానీ, ప్రపంచం ఇప్పటికీ అతని బ్యాటింగ్‌ను చూసి ఆకట్టుకుంది. ఇప్పటివరకు క్రికెట్ ప్రపంచంలో అతని కంటే మెరుగైన బ్యాట్స్‌మన్ పుట్టలేదు. డొనాల్డ్ బ్రాడ్‌మాన్ తన కెరీర్‌లో టెస్ట్‌లలో 6996 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతని బ్యాటింగ్ సగటు 99.94గా ఉంది. ఇది క్రికెట్ చరిత్రలో అత్యధికం. ప్రస్తుత కాలంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా ఈ రికార్డును బద్దలు కొట్టడం సాధ్యం కాదు. ఇది మాత్రమే కాదు, టెస్ట్‌లలో అత్యధికంగా 12 డబుల్ సెంచరీలు కూడా సర్ డాన్ బ్రాడ్‌మాన్ పేరు మీద ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, ఒకే జట్టుపై అత్యధిక పరుగులు చేసిన రికార్డు కూడా అతని వద్ద ఉంది. అతను ఇంగ్లాండ్‌పై 5028 పరుగులు చేశాడు.

3. మురళీధరన్ అత్యధిక వికెట్లు: శ్రీలంక దిగ్గజ ఆఫ్ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ అంతర్జాతీయ క్రికెట్‌లో మొత్తం 1347 వికెట్లు పడగొట్టాడు. ఈ ప్రపంచ రికార్డును ఏ బౌలర్ బద్దలు కొట్టడం అసాధ్యం. ముత్తయ్య మురళీధరన్ తన కెరీర్‌లో 133 టెస్టులు, 350 వన్డేలు, 12 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. వాటన్నింటిలోనూ మొత్తం 1347 వికెట్లు పడగొట్టాడు. క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అతను. ముత్తయ్య మురళీధరన్ టెస్ట్ క్రికెట్‌లో 800 వికెట్లు పడగొట్టాడు. ఏ ఆటగాడూ తన ప్రపంచ రికార్డుకు దగ్గరగా చేరుకోవడం సాధ్యం కాదు.

4. వన్డేల్లో సచిన్ 18426 పరుగులు: సచిన్ టెండూల్కర్ తన 22 సంవత్సరాల 91 రోజుల వన్డే కెరీర్‌లో 463 వన్డే మ్యాచ్‌ల్లో 452 ఇన్నింగ్స్‌ల్లో 44.83 సగటుతో 18426 పరుగులు చేశాడు. ఈ కాలంలో సచిన్ టెండూల్కర్ 49 సెంచరీలు, 96 హాఫ్ సెంచరీలు సాధించాడు. వన్డే కెరీర్‌లో సచిన్ టెండూల్కర్ అత్యుత్తమ స్కోరు 200 నాటౌట్. చాలా తక్కువ వన్డే మ్యాచ్‌లు ఆడుతున్న నేటి యుగంలో, సచిన్ టెండూల్కర్ 18426 వన్డే పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం.

5. నైట్ వాచ్‌మన్ డబుల్ సెంచరీ: టెస్ట్ క్రికెట్‌లో, బ్యాటింగ్ చేస్తున్న జట్టు రోజు చివరిలో పరిస్థితి కారణంగా ప్రధాన బ్యాట్స్‌మన్ వికెట్‌ను కాపాడాలనుకున్నప్పుడు ఒక నైట్ వాచ్‌మన్ బ్యాటింగ్ చేయడానికి వస్తాడు. కానీ, టెస్ట్ క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేసిన ఒక నైట్ వాచ్‌మన్ కూడా ఉన్నాడు. 2006లో చిట్టగాంగ్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో, ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జాసన్ గిల్లెస్పీ నైట్ వాచ్‌మన్‌గా అజేయంగా 201 పరుగులు చేశాడు.

6. రోహిత్ శర్మ 264 పరుగుల ఇన్నింగ్స్: వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ప్రపంచ రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. 2014లో శ్రీలంకతో జరిగిన వన్డే మ్యాచ్‌లో రోహిత్ శర్మ 264 పరుగులు చేసి చారిత్రాత్మక ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పటి వరకు ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. ఇది ఎంతటి ప్రపంచ రికార్డు అంటే, భవిష్యత్తులో ప్రపంచంలో ఏ బ్యాట్స్‌మన్ కూడా దీన్ని బద్దలు కొట్టలేకపోవచ్చు.

7. ఐపీఎల్‌లో గేల్ 175 పరుగుల ఇన్నింగ్స్: 2013 ఐపీఎల్‌లో పూణే వారియర్స్ ఇండియాపై వెస్టిండీస్‌కు చెందిన తెలివైన బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ 175 పరుగులు చేశాడు. క్రిస్ గేల్ 66 బంతుల్లో అజేయంగా 175 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో చేసిన ఈ ప్రపంచ రికార్డును ఇప్పటివరకు ఏ బ్యాట్స్‌మన్ బద్దలు కొట్టలేదు. బహుశా భవిష్యత్తులో కూడా ఏ బ్యాట్స్‌మన్ ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టలేకపోవచ్చు.

8. వన్డే క్రికెట్‌లో హాఫ్ సెంచరీ చేయకుండానే అత్యధిక పరుగులు: పాకిస్తాన్ మాజీ బ్యాట్స్‌మన్ మిస్బా ఉల్ హక్ వన్డే క్రికెట్‌లో ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయకుండా అత్యధిక పరుగులు చేసిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. తన వన్డే కెరీర్‌లో, మిస్బాఉల్‌హక్ 162 మ్యాచ్‌ల్లో 43.41 సగటుతో ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయకుండా 5122 పరుగులు చేశాడు. మిస్బాఉల్‌హక్ ఈ అరుదైన రికార్డును బద్దలు కొట్టడం దాదాపు అసాధ్యం.

9. ఒక టెస్ట్‌లో 19 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డు: ఇంగ్లాండ్ గొప్ప బౌలర్ జిమ్ లేకర్ ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 19 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డును కలిగి ఉన్నాడు. 69 సంవత్సరాలుగా, ప్రపంచంలో ఏ బౌలర్ కూడా ఈ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. భవిష్యత్తులో కూడా ఏ బౌలర్ కూడా అలా చేయడం అసాధ్యం కాకపోవచ్చు.

10. వన్డే మ్యాచ్‌లో 8 వికెట్లు తీసిన ప్రపంచ రికార్డు: శ్రీలంక మాజీ బౌలర్ చమిందా వాస్ 2001 సంవత్సరంలో ఒక వన్డే మ్యాచ్‌లో 8 వికెట్లు తీసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. గత 24 సంవత్సరాలుగా, ప్రపంచంలో ఏ బౌలర్ చమిందా వాస్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. బహుశా భవిష్యత్తులో ఏ బౌలర్ కూడా అలా చేయడం అసాధ్యం కావచ్చు. ఆ మ్యాచ్‌లో చమిందా వాస్ 19 పరుగులకు 8 వికెట్లు పడగొట్టాడు.

# చెమటోడ్చిన టీమిండియా



వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 202527కు టీమిండియా పక్కా ప్రణాళికతో సిద్ధమవుతోంది. ఈ సీజన్‌ను భారత్ ఇంగ్లండ్‌పై ప్రారంభించనుంది. ఈసారి సిరీస్ గెలుపొంది 18 ఏళ్ల నిరీక్షణకు తెరదింపాలనే భావిస్తోంది. అందులో భాగంగా ఐదు టెస్టుల మ్యాచ్‌ల సిరీస్‌ను కైవసం చేసుకుకోవాలనే పట్టుదలతో ఉంది. అందుకు సాధన షురూ చేసింది టీమిండియా. ఇంగ్లండ్‌కు చేరుకున్న మరుసటి రోజే ఆటగాళ్లంతా ముమ్మర సాధన చేస్తూ కనిపించారు. క్రికెట్ పట్టినిల్లు లార్‌డ్స్‌లోని ఇండోర్ స్టేడియంలో హెడ్ కోచ్ గౌతం గంభీర్, కెప్టెన్ శుభ్మన్ గిల్ ఆధ్వర్యంలో జట్టు సభ్యులంతా ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ విభాల్లో సాధనచేశారు. మహ్మద్ సిరాజ్, బుమ్రా, ప్రసిధ్ కృష్ణ, అర్‌ష్‌దీప్ సింగ్ వంటి బౌలర్లు బౌలింగ్ ప్రాక్టీస్‌తో బిజీగా గడిపారు. ఇక కెప్టెన్ శుభ్‌మన్ గిల్, సిరాజ్, ప్రసిద్‌లు ఫుట్‌బాల్ ఆడుతుండగా.. ఫీల్డింగ్ కోచ్ దిలీప్ సమక్షంలో క్యాచ్‌లు సాధన చేశారు. కాగా.. భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య తొలి టెస్టు జూన్ 20 ప్రారంభం కానుంది. అయితే.. అంతకంటే ముందు టీమిండియా నాలుగు రోజుల వామప్ మ్యాచ్ ఆడనుంది.

# భారత్‌కు మరో నాలుగు స్వర్ణాలు




భారత అథ్లెట్లు తైవాన్ ఓపెన్‌లో అదరగొట్టారు. చివరి రోజైన ఆదివారం పతకాల పంట పండిరచారు. దీంతో మరో నాలుగు బంగారు పతకాలు భారత్ ఖాతాలో వచ్చిచేరాయి. మూడుసార్లు జాతీయ ఛాంపియన్ విథ్యా రామరాజ్, రోహిత్ యాదవ్, పూజా, క్రిష్ణ కుమార్‌లు పసిడి పతకాలను ఒడిసిపట్టారు. పురుషుల 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో యశాస్ పలాక్ష వెండి పతకం సాధించాడు. మహిళల 400 మీటర్ల హర్డిల్స్‌లో విథ్యా చిరుత పులిలా పరుగెత్తి స్వర్ణం పతకం చేజిక్కిచ్చుకుంది. ఫైనల్లో ఆమె 56.53 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకుని పతకం సాధించింది. అయితే త్వరలో జరుగబోయే వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో ర్యాంకింగ్స్ మెరుగవ్వనుంది. ఇక జావెలిన్ త్రోలో రోహిత్ 74.42 మీటర్ల దూరం ఈటెను విసిరి బంగారు పతకం సాధించాడు. మహిళల, పురుషుల 800 మీటర్ల పరుగులో భారత అథ్లెట్లు అద్భుతం చేశారు. అంచనాలను అందుకుంటూ పూజ భారత్‌కే చెందిన ట్వింకిల్ చౌదరీని వెనక్కునెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. 2.02 79 సెకన్లలో ఫినిషింగ్ లైన్ దాటింది. దీంతో ట్వింకిల్ రెండో స్థానానికి పరిమితమయ్యింది. పురుషుల ఫైనల్లో క్రిష్ణ కుమార్ ప్రత్యర్థులకు షాకిస్తూ 1.48 46 సెకన్లలోనే లక్ష్యాన్ని చేరుకొని బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. కాగా, శనివారం జరిగిన పోటీల్లో జ్యోతి ఎర్రాజీ, అబ్దుల్లా, పూజలు స్వర్ణాలతో మెరిసిన విషయం విధితమే.




## రాంగ్ రూట్ పట్టుకున్న మెగా మూవీ

మెగాస్టార్ భారీ ఫాంటసీ మూవీ విశ్వంభర అప్డేట్ కోసం అభిమానులు అరిచి గీపెడుతున్నా యువి క్రియేషన్స్ పట్టించుకోవడం లేదనే కామెంట్స్ ఓపెన్ గానే వినిపిస్తున్నాయి. మొదలుపెట్టినప్పుడు రెండు వందల కోట్ల ప్యాన్ ఇండియా మూవీ అని ఊదరగొట్టి తీరా ఫినిషింగ్ స్టేజికి వచ్చాక ఇంత మౌనం వహించడం పట్ల నిరసన వ్యక్తమవుతోంది. భోళా శంకర్ తర్వాత ఎక్కువ గ్యాప్ వచ్చినా సరే మంచి కంబ్యాక్ అవ్వాలనే ఉద్దేశంతో చిరంజీవి దీనికి ఎక్కువ సమయం కేటాయించారు. కేవలం ఒక్క సినిమా అనుభవమున్న వశిష్ఠని గుడ్డిగా నమ్మేశారు. తీరా చూస్తే విఎఫ్ఎక్స్ వల్ల ఆలస్యం అంతకంతా పెరుగుతోంది.ఇప్పటికైతే విడుదల తేదీ గురించి ఎలాంటి సమాచారం లేకపోవడం ఫ్యాన్స్ ఆందోళన పెంచుతోంది. ఒకపక్క మెగా 157 పరుగులు పెడుతోంది. అనిల్ రావిపూడి ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు. రెండోది పక్కా ప్రణాళికతో రెడీ అవుతోంది. నవంబర్ కల్లా ఫస్ట్ కాపీ సిద్ధం చేసినా ఆశ్చర్యం లేదని యూనిట్ నుంచి వినిపిస్తున్న మాట. దీని ప్రోగ్రెస్ ని ఎప్పటికప్పుడు బయటికి వచ్చేలా చూస్తున్న రావిపూడి ప్రమోషన్లలో తన ముద్ర ఆల్రెడీ మొదలుపెట్టేశాడు. నయనతార ఇంట్రో వీడియోతో అటు కోలీవుడ్ లోనూ హాట్ టాపిక్ అయ్యాడు. కానీ వశిష్ఠ మాత్రం పూర్తిగా వెనుకబడిబోయి అసలెక్కడ ఉన్నాడో అంతు చిక్కడం లేదు. హరిహర వీరమల్లు సైతం ఇదే సమస్యతో బాధ పడుతున్నప్పటికీ నిర్మాత ఏఎం రత్నం, దర్శకుడు జ్యోతికృష్ణ ఏదో ఒక రూపంలో బయట కనిపిస్తూ సినిమాకు సంబంధించిన విశేషాలు పంచుకుంటున్నారు. ఫ్యాన్స్ నమ్మకం సడలిపోకుండా వీలైనంత మేర ప్రయత్నిస్తున్నారు. కానీ విశ్వంభర టీమ్ లో అది లోపించింది. ఇంకో దెబ్బె అయిదు రోజుల్లో చిరంజీవి పుట్టినరోజు వస్తోంది. కనీసం అప్పటికి ట్రైలరైనా వదలుతారా అనే విసుర్లు సోషల్ మీడియాలో వస్తున్నాయి. వీరమల్లుకి సంగీతం అందించిన కీరవాణే విశ్వంభరకు పాటలు ఇవ్వడం గమనార్హం. మ్యూజిక్ పరంగా రెండిరటికి గొప్ప రెస్పాన్స్ రాకపోవడం ట్రాజెడీ.

# కండీషన్ వర్క్‌అవుట్ అవుతుందా ?


ఇంకో పదకొండు రోజుల్లో విడుదల కాబోతున్న కుబేర కోసం అభిమానులు కౌంట్ డౌన్ మొదలుపెట్టేశారు. ధనుష్, నాగార్జున కలయికలో రూపొందిన ఈ మల్టీస్టారర్‌లో రష్మిక మందన్న హీరోయిన్. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం మీద ఇప్పటికే పాజిటివ్ ఫీడ్ బ్యాక్ ఉంది. మరీ పుష్ప రేంజ్ లో కాదు కానీ రిలీజయ్యాక ఇంకా బాగా కనెక్టవుతాయనే అభిప్రాయం మ్యూజిక్ లవర్స్‌లో ఉంది. అయితే కుబేరకి సంబంధించి ఇంకొంత వర్క్ పెండిరగ్ ఉంది. దేవి పనిచేయాల్సిన బ్యాలన్స్ పూర్తవ్వలేదు. కానీ ఓటిటి సంస్థ అమెజాన్ ప్రైమ్ చేసుకున్న ఒప్పందం ఖచ్చితంగా జూన్ 20నే రిలీజ్ చేయాల్సిన పరిస్థితులు తలెత్తాయి. నిర్మాతలు సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రిక్వెస్ట్ చేసినా పనవ్వలేదు. ఒకవేళ జూలైకి వాయిదా వేయాలంటే ఏకంగా 10 కోట్లు తగ్గిస్తామని చెప్పడంతో వేరే మార్గం లేక ఆఘమేఘాల మీద కుబేరని పరుగులు పెట్టిస్తున్నారు.




ఇదంతా సునీల్ స్వయంగా మా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇప్పుడంతా ఓటిటిలు ఎలా ఆడమంటే అలా ఆడే పరిస్థితి వచ్చిందని, ఇంతకు ముందులా థియేటర్ బిజినెస్ ని నమ్ముకునే స్టేజి లేదంటున్న ఈ అగ్ర నిర్మాత కుబేర సైతం దీనికి మినహాయింపు కాలేదని చెప్పుకొచ్చారు. సినిమాలో విషయం ఉంటే ఎలా అయినా ఆడుతుందని కుబేర కూడా మెప్పిస్తుందని అన్నారు. సో ఇంత ఓపెన్ గా ఒక టాప్ ప్రొడ్యూసర్ ఓటిటిల పోకడ గురించి చెప్పడం విశేషమే. పెద్ద సినిమాల థియేటర్ రిలీజ్ డేట్లు డిజిటల్ కంపెనీల అగ్రిమెంట్ల ప్రకారమే ఉంటున్నాయని గత ఏడాదికి పైగా వినిపిస్తూనే ఉంది. కానీ ఎవరూ దీని గురించి బహిరంగంగా మాట్లాడిరది లేదు. సునీల్ నారంగ్ మాత్రం చాలా స్పష్టతతో ఉన్నారు. సినిమా ఫలితాలు ఎవరూ ముందే ఊహించలేమని, క్యాబ్ ఓటిటిల మీద అతిగా ఆధారపడటం మొదలయ్యాక బిజినెస్ స్వరూపమే మారిపోయిందని, ఎవరినీ నిందించలేని దీనస్థితి నెలకొందని ఆవేదన వెలిబుచ్చారు. టాలీవుడ్ ప్రయాణం ఏ దిశగా ఉందో చెప్పేందుకు ఇదో ఉదాహరణ మాత్రమే.

# ‘శంబాల’ రహస్యం ఏమిటి?

హీరో ఆది సాయి కుమార్ నటిస్తున్న సూపర్ నేచురల్ థ్రిల్లర్ ‘శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్’. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్ పై రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి యుగంధర్ ముని దర్శకత్వం వహిస్తున్నారు.ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వాసిక, రవివర్మ, మధునందన్, శివకార్తీక్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవల విడుదలైన ‘శంబాల’ మేకింగ్ వీడియోతో మేకర్స్ అంచనాలు పెంచేశారు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను రిలీజ్ చేశారు. ‘ఈ విశ్వంలో అంతు పట్టని రహస్యాలెన్నో ఉన్నాయి.. సైన్స్‌కి సమాధానం దొరకనప్పుడు మూఢ నమ్మకం అంటుంది.. అదే సమా ధానం దొరికితే అదే తన గొప్పదనం అంటుంది’.. ‘పంచ భూతాలని శాసిస్తోందంటే ఇది సాధారణమైనది కాదు.. దీని ప్రభావం వల్ల మనం ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వస్తుందో ఊహించలేం’.. ‘ఇప్పుడు ఈ రక్కసి క్రీడను ఆపాలంటే’.. అంటూ వచ్చిన వాయిస్ ఓవర్.. చూపించిన డైలాగ్స్‌తో సినిమా రేంజ్ ఏంటో అందరికీ అర్థం అవుతోంది. ఇందులో ప్రవీణ్ కే బంగారి అందించిన విజువల్స్, శ్రీచరణ్ పాకాల ఇచ్చిన బీజీఎం అన్నీ కూడా నెక్ట్స్ లెవెల్లో ఉన్నాయి. పాన్ ఇండియన్ మూవీకి సరిపడా సబ్జెక్ట్, కంటెంట్ ఉందని ఈ టీజర్ చెప్పకనే చెప్పింది. ఇక ఇందులో అంతరిక్షం నుంచి ఏదో ఒక అతీంద్రియ శక్తి ఉన్న ఉల్క, రాయి లాంటిది ఓ గ్రామంలో పడటం.. దాని ప్రభావంతో ఊర్లోని జనాలు చనిపోవడం, వింతగా ప్రవర్తించడం జరుగుతుంటుంది. దాన్ని



ఛేదించేందుకు హీరో రావడం.. ఓ ఊరితో పోరాటం చేయడం వంటి ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమా ఉంటుందని టీజర్ చూస్తే అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ డేట్‌ని మేకర్స్ అనౌన్స్ చేస్తారు.



## మానవత్వం వున్న వ్యక్తి అమితాబ్

సౌత్ ఇండియన్ లెజెండరీ నటీమణుల్లో శోభన ఒకరు. 80వ దశకం నుంచి సినిమాల్లో నటిస్తూ ఎన్నో అద్భుతమైన పాత్రలు పోషించారామె. ‘మణిచిత్రతాళు’ సహా ఆమె అద్భుత అభినయానికి ఉదాహరణగా నిలిచే సినిమాలు చాలానే ఉన్నాయి. మాతృభాష మలయాళం అయినా.. తెలుగు, తమిళం, హిందీ.. ఇలా అనేక భాషల్లో నటించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారు శోభన. అలాంటి నటిని ఓ సినిమా సెట్లో చేదు అనుభవం ఎదురైందట. షూటింగ్ జరుగుతున్న చోట పెద్ద సంఖ్యలో జనం ఉండగా.. చెట్టు వెనక్కి వెళ్లి దుస్తులు మార్చుకోమని ఆమెకు చెప్పారట. ఇది అమితాబ్ బచ్చన్ పక్కన తాను జోడీగా నటించిన సినిమా సందర్భంగా జరిగినట్లు ఆమె తెలిపారు. ఐతే ఆ సమయంలో అమితాబ్ జోక్యం చేసుకుని ఇబ్బందిని సరి చేసినట్లు ఆమె వెల్లడిరచారు. ఈ అనుభవం గురించి శోభన ఏమన్నారంటే.. ‘‘అమితాబ్ ఎంతో మంచి వ్యక్తి. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఆయన ఏమీ మారలేదు. గొప్ప మానవత్వం ఉన్న వ్యక్తి ఆయన. నేను ఇటీవల ఆయనతో కలిసి ‘కల్కి’ సినిమా చేశాను. దీని కంటే ముందు చాలా ఏళ్ల కిందట ఆయన పక్కన కథానాయికగా నటించాను. ఆ సినిమా కోసం ఒక పాట చేశాం. అందులో భాగంగా నేను చాలాసార్లు దుస్తులు మార్చుకోవాల్సి వచ్చింది. ఆ పాట చిత్రీకరణ అహ్మదాబాద్‌లో జరుగుతుండగా.. అమితాబ్ గారిని చూసేందుకు చాలామంది అభిమానులు వచ్చారు. వాళ్లంతా అక్కడ ఉండగా.. నేను డ్రెస్ మార్చుకోవడం కోసం కారవాన్ ఎక్కడ అని అడిగాను. దీంతో టీం సభ్యుల్లో ఒకరు.. ‘ఆమె కేరళ నుంచి వచ్చింది. అక్కడి వాళ్లు దేనికైనా సర్దుకుపోతారు. ఆమె చెట్టు వెనక్కి వెళ్లి దుస్తులు మార్చుకుంటుందిలే’ అన్నారు. ఆ మాటను వాకీ టాకీ ద్వారా అమితాబ్ బచ్చన్ విన్నారు. తన కారవాన్ నుంచి బయటికి వచ్చి ఆ వ్యక్తి మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత తన కారవాన్ నాకు ఇచ్చారు. ఇప్పటికీ ఆయనేమీ మారలేదు. ‘కల్కి’ కోసం అమితాబ్‌తో మరోసారి కలిసి పని చేశాను. ఎవరైనా తన దగ్గరికి వస్తే లేచి నిల్చుని విష్ చేసేవారు. మీరు అలా చేయాల్సిన అవసరం లేదన్నా వినేవారు కాదు’’ అని శోభన వెల్లడిరచింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in